TIMES OF VARTHA (27-04-24)F_times of varha main (13-2).qxd 4/27/2024 5:42 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 27 - ఏప్రిల్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 287 | పేజీలు 08 | వెల : 6/-

చోటే భాయి, బడే భాయి

ఇద్దరూ ఒక్కటే..

- మహబూబ్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్
- కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను నాశనం చేస్తున్నారు
- పదేళ్లు పాలించిన బీజేపీ పేదలకు ఏం చేసింది

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ప్రాణాలకు తెగించి చచ్చినా పర్వాలేదు అనుకుని ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ కోసం పోరాడా. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను నా కళ్లముందే నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోను. యుద్ధమే.. యుద్ధం చేసేందుకు మీరు నాకు బలం ఇవ్వాలి..'అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విజ్ఞప్తి చేశారు. దేశాన్ని పదేళ్లుగా పాలించిన బీజేపీ పేదలకు ఏం చేసిందని ప్రశ్నించారు. అచ్చే దిన్ వచ్చిందా? సచ్చే దిన్ వచ్చిందా? అని మండిపడ్డారు. బీఆర్ఎస్ బస్సు యాత్రలో భాగంగా శుక్రవారం మూడోరోజు మహబూబ్‌నగర్ పట్టణంలో కేసీఆర్ రోడ్ షో నిర్వహించారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

బీజేపీ ఒక్క నినాదమైనా నిజం చేసిందా?

'బేటీ పడావో, మేక్ ఇన్ ఇండియా, సబ్‌కా సాత్, డిజిటల్ ఇండియా

వంటి వంద నినాదాలు ఇచ్చిన బీజేపీ ఒక్కటైనా నిజం చేసిందా? ఆత్మనిర్భర్ భారత్ ఎక్కడుంది? నేను గెలిస్తే రూ.15 లక్షలు వస్తయి అని నరేంద్ర మోదీ పదేళ్ల కింద చెప్పిండు. వచ్చాయా ఎవరికైనా? దేశంలో 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. భర్తీ చేయకపోతే నిరుద్యోగం ఎట్ల పోవాలి? నల్లచట్టాలు తెచ్చినందుకు ఢిల్లీ దగ్గర రైతులు ధర్నా చేశారు. దాదాపు 750 మంది రైతులు చనిపోయారు. పోలీసు కంచెలు పెట్టి వారిని కొట్టారు తప్ప రానియ్యలే. నేను మన రాష్ట్రం తరఫున పంజాబ్‌కు పోయి చండీగఢ్‌లో 750 మంది రైతులకు సాయం చేశా..'అని కేసీఆర్ చెప్పారు.

పని చేయని వాళ్లకు ఓటేస్తే ఇబ్బందులే..

'వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని మోదీ నాకు చెప్పాడు. లేకపోతే ఏటా రాష్ట్రానికి ఇవ్వాల్సిన రూ.5 వేల కోట్లు బంద్ చేస్తానని అన్నడు. నా ప్రాణం పోయినా, తలకాయ తెగినా నేను మీటర్లు పెట్టేది లేదని చెప్పినా. ఇప్పుడు మోదీకి ఓటు వేస్తే మీటర్లు పెడతా అంటడు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి చోటే భాయి.. నరేంద్ర మోదీ బడే భాయి.. ఇద్దరూ ఒక్కటే. చోటే భాయ్‌కు ఓటేసినా పెద్దన్న పెట్టమంటడు. మీటర్లు పెట్టించుకోవడానికి బీజేపీకి, కాంగ్రెస్‌కు ఓటేయాలా? మోదీ తెలంగాణలోని 7 మండలాలు ఆంధ్రకు ఇచ్చిండు. 400 మెగావాట్ల సీలేరు ప్లాంటును ఆంధ్రకు ఎందుకిచ్చాడు? తెలంగాణ ఉద్యమ సమయంలో ఇక్కడి నీళ్లు ఆంధ్రకు కాల్వ ద్వారా తీసుకుపోతుంటే రఘువీరారెడ్డికి డీకే అరుణ మంగళహారతులు పట్టారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కోసం వంద ఉత్తరాలు రాసినా ఇవ్వలేదు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉన్న డీకే అరుణ జాతీయ హోదా ఎందుకు తేలేదు? ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు? డీకే అరుణకు ఓటు వేయడం అంటే.. అక్కరకు రాని చుట్టం.. మొక్కినా వరమివ్వని వేల్పు అన్నట్టు ఉంటది. మన కంటిని మనమే పొడుచుకుందామా? మనకు విషమిస్తే తాగుదామా? ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. పనిచేయని వాళ్లకు వేస్తే ఇబ్బందులు పడతాం. మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపిస్తేనే పాలమూరుకు

మిగతా 7లో..

నేడు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

జిల్లా కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణలకు కేటీఆర్ పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : లోక్‌సభ ఎన్నికల కోడ్ దృష్ట్యా బీఆర్ఎస్ పార్టీ 24వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎటువంటి ఆర్భాటాలు లేకుండా నిర్వహిం చాలని పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు అన్ని జిల్లా కార్యాలయాల్లో పార్టీ జెండాలను ఎగురవేయాలని శుక్రవారం పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల కార్యక్రమాలతో పార్టీ యావత్తు పూర్తిగా నిమగ్నమైన నేపథ్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలను జిల్లా కార్యాలయ కేంద్రంగా జరుపుకోవాలని సూచించారు. జిల్లా పార్టీ కార్యవర్గంతో పాటు, పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ భవన్‌లో కేటీ రామారావు పార్టీ జెండాను శనివారం ఉదయం 9 గంటలకు ఆవిష్కరించనున్నారు.

నేను దూర ప్రాంత వ్యక్తిని కాదు..

2లో..

దేశాయిపేట గ్రామంలోనే జన్మించా

రేవంత్ రెడ్డి పక్కా అబద్ధాల జూటకోరు

కాంగ్రెస్, బిజెపి ఒకే కూటమి

నిజామాబాద్ ఎంపీ గెలిస్తే ఏడు నియోజకవర్గాలో మనం గెలిచినట్లే

ప్రజలు మోసపోయినందువల్లే కాంగ్రెస్ గెలిచింది

సర్వేల ప్రకారం మనం గెలవబోతున్నాం

పార్లమెంట్ సమావేశాలు ఉన్నప్పుడే ఢిల్లీలో ఉంటా.. లేనప్పుడు స్థానిక గ్రామాల్లోనే ఉంటా

బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ

- మళ్లీ గెలిస్తే రాజ్యాంగం రద్దు
- గుజరాతీ బ్యాచ్ దేశ సంపదను దోస్తోంది
- రూ.60 లక్షల కోట్ల పబ్లిక్ సెక్టార్‌ను మింగేసిండ్రు
- జహీరాబాద్‌లో ఫార్మాక్లస్టర్ ఏర్పాటు చేస్తాం : పెద్ద శంకరంపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : నరేంద్ర మోడీ పగబట్టిన కాలనాగు లాంటోడని, మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, రైతాంగంపై ఉన్న పగతో రాజ్యాంగాన్ని రద్దు చేస్తాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో నిర్వహించిన జహీరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచార జనజాతర సభకు హాజరై మాట్లాడారు. బ్రిటీష్ వాళ్లు గుజరాత్‌లోని సూరత్ నుంచి ఇండియాలోకి వచ్చి మన మధ్య విభజన, విద్వేషాలు నింపి దేశాన్ని వందేండ్లు పాలించి సంపదను దోచుకు న్నారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనంతరం 75 ఏండ్ల తర్వాత అదే గుజరాతీ, సూరత్ బ్యాచ్ మోడీ, అమిత్ షా.. బయలుదేరి ప్రజల మధ్య మతం, కులం, భాష పేరిట విద్వేషాలు రెచ్చగొట్టి దేశ సంపద, వనరులను దోచుకుంటున్నారని తెలిపారు. మోడీ, అమితాషాకు తోడు అంబానీ, అదానీ కలిసి ఆ నలుగు రు విష పూరితంగా ఆలోచిస్తూ బ్రిటీషోళ్ల మాదిరే దేశాన్ని దోచుకుంటున్నారని అన్నారు. బీజేపీ అధికా రంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అందుతున్న రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తున్నారని తెలిపారు. నల్ల చట్టాలు తెచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టాలని చూసిన మోడీకి చెమటలు పట్టించి రైతులు పోరాడారని సీఎం రేవంత్ గుర్తుచేశారు. రూ.60 లక్షల కోట్లు విలువచేసే పబ్లిక్ రంగ సంస్థలను కార్పొరేట్ దోస్తులకు కట్టబెట్టి ఉపాధి లేకుండా చేశారని అన్నారు. రిజర్వేషన్స్‌ను కాపాడుకోవడంతో పాటు బీసీ జనగణన చేసి వాళ్లకు రిజర్వేషన్ ఇప్పించేందుకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీల్లో భరోసా ఇచ్చారని తెలిపారు. పదేండ్లు మోసం చేసిన బీజేపీకి ఓట్లు వేస్తారో? లేక వంద రోజుల్లో ఇచ్చిన మాట మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసిన కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారో ప్రజలు ఆలోచించాలని కోరారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. కేసీఆర్ ఆరోగ్య శ్రీని ఆగం పట్టించి ప్రజల ఆరోగ్యాలను గాలికి వదిలేస్తే కాంగ్రెస్ ఆరోగ్య శ్రీని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. కట్టెల పొయ్యి కష్టాలకు స్వస్తి పలికేందుకే రూ..500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. 30వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని చెప్పారు. బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను ఓడించాలని

మిగతా 7లో..

పంద్రాగస్టులోపు హామీలు నెరవేర్చకుంటే తప్పుకో

ఇదిగో నా రాజీనామా

- లేఖతో గన్‌పార్కు అమరవీరుల స్తూపం వద్దకు హరీశ్‌రావు
- సీఎం రేవంత్‌కు నిజాయతీ ఉంటే రాజీనామా చేయాలి
- జర్నలిస్టులకు రాజీనామా లేఖను ఇచ్చిన సిద్దిపేట ఎమ్మెల్యే
- ప్రజలకు మేలు చేసేందుకు ఎమ్మెల్యే పదవి వదిలేస్తా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఆగస్టు 15లోపు అమలు చేయకుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదవి నుంచి తప్పుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఒకవేళ సీఎం రేవంత్ చెప్పిన గడువులోపు హామీలు అమలు చేస్తే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్ ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర అసెంబ్లీకి ఎదురుగా ఉన్న గన్‌పార్కులోని అమరవీరుల స్తూపం సాక్షిగా తన రాజీనామా పత్రాన్ని హరీశ్‌రావు జర్నలిస్టులకు అందజేశారు. ఆగస్టు 15లోపు రేవంత్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే తన రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు పంపాలని ఆయన కోరారు. అమరవీరుల స్తూపం వద్దకు రావడం రేవంత్‌కు కుదరకపోతే ఎవరైనా ప్రతినిధి ద్వారా రాజీనామా లేఖ పంపాలని సవాల్ చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలు, 13 హామీలు ఆగస్టు 15 లోపు అమలు చేయకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని మూడు రోజుల క్రితం మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ చేశారు. హామీలు అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్దకు 26వ తేదీ ఉదయం 10 గంటలకు రాజీనామా పత్రంతో రావాలని హరీశ్‌రావు సవాల్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం హరీశ్‌రావు కోకాపేటలోని తన నివాసం నుంచి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్టీ నేతలు లక్ష్మారెడ్డి, ఒంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి గన్‌పార్కు వద్దకు బయలుదేరారు.

గన్‌పార్కు వద్ద పోలీసుల ఆంక్షలు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తోపాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి హరీశ్‌రావు అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని పుష్పాంజలి ఘటించారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి రాసిన లేఖను జర్నలిస్టులకు అందజేశారు. గన్‌పార్క్‌కు హరీశ్ రాక నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున చేరుకున్నాయి. మోసాలకు దేవుళ్లను కూడా వాడుకుంటున్నారు. దేవుళ్ల మీద ప్రమాణాలతో ప్రజలు, రైతులను మోసం చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోకాపేటలోని తన నివాసంతో పాటు గన్‌పార్కులోని అమరుల స్తూపం వద్ద హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసం చేసింది. పార్లమెంట్ ఎన్నికల్లోనూ మరోమారు మోసం చేసేందుకు ప్రయత్నిస్తోంది. వంద రోజుల్లో హామీలు నెరవేస్తామని బాండ్ పేపర్లు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీల అమలుకు తొలి సంతకం చేస్తామని చెప్పారు

మిగతా 7లో..

మోడీ ఆశీస్సులతో నిజామాబాద్ ఎంతో అభివృద్ధి

5లో..

మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి ఎంపీగా అరవింద్ ను గెలిపించుకోవాలి

ఎంపిగా సమర్థ వంతమైన నాయకుడు ధర్మపురి అరవింద్

ఎంపీ అరవింద్ నీ భారీ మెజార్టీతో గెలిపించండి

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి

ఇంటర్మీడియట్ విద్య అధికారి రవి కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని, అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని, మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన నిజామాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవి కుమార్ అన్నారు. ఇటీవల ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులకు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్షలో ప్రతిభను కనుబరించిన విద్యార్థులకు డి ఐ ఈ ఓ రవి కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచేందుకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం అన్నారు. పోటీ ప్రపంచంలో ఇలాంటి పరీక్షలు నిర్వహించడంతో విద్యార్థుల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని తపన కలుగుతుందన్నారు. ఈ పోటీ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు అందరూ దీనిని తొలి మెట్టుగా వేదికగా తీసుకొని భవిష్యత్తులో అంతకుమించిన పోటీ పరీక్షలకు సిద్ధపడాలన్నారు. అనంతరం ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం నాయకుడు నవిన్, ఏఐవైఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నేను దూర ప్రాంత వ్యక్తిని కాదు...

దేశాయిపేట గ్రామంలోనే జన్మించా

రేవంత్ రెడ్డి పక్కా అబద్ధాల జూటకోరు

కాంగ్రెస్, బిజెపి ఒకే కూటమి

నిజామాబాద్ ఎంపీ గెలిస్తే ఏడు నియోజకవర్గాలో మనం గెలిచినట్లే

ప్రజలు మోసపోయినందువల్లే కాంగ్రెస్ గెలిచింది

సర్వేల ప్రకారం మనం గెలవబోతున్నాం

పార్లమెంట్ సమావేశాలు ఉన్నప్పుడే ఢిల్లీలో ఉంటా.. లేనప్పుడు స్థానిక గ్రామాల్లోనే ఉంటా

నాయకుడు అనేవాడు ఇచ్చిన మాట మీద ఉండాలి

ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నేను మేడిపల్లి మండలం దేశాయిపేట గ్రామంలోనే పుట్టాను.., దూరపు వ్యక్తిని కాదు... మీ దగ్గర వాడినే... అని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ, వేములకుర్తి, గోధూర్, మెట్పల్లి పట్టణంలో సుమారు 16 డివిజన్ లలో, బడా లింగాపూర్ గ్రామంలో జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇస్తానన్న రూ.4000 పింఛన్ ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. అవ్వలకు, అక్కలకు చెల్లెళ్లకు, సౌభాగ్య లక్ష్మి కింద ఇస్తానన్న రూ.2000 ఏమైందన్నారు. ఇలా ఒక్క హామీ కాదు.. అడ్డగోలు హామీలు ఇచ్చి, మోసపూరిత మాటలు చెప్పి, మనుమడు కాళ్లు ఒత్తుతాడు.. మరి ఇప్పుడు ఎవరు ఒత్తుతారు కాళ్లు అని ఆయన ఎత్తిపట్టారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రచారానికి వచ్చే సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో నిలదీయండని ఆయన సూచించారు. రైతుబంధు ఎక్కడ.. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ.. 4000 పింఛన్ ఎక్కడ.. రుణమాఫీ రెండు లక్షలు ఎక్కడ... వారికి 500 బోనస్ ఎక్కడ... ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీయాలన్నారు. మీకు సమాధానం చెప్పలేక పారిపోతారు తప్ప వారు చేసేదేమీ లేదన్నారు. ఓట్లు అడగడానికి వారికి మొఖం కూడా చెల్లదు అని ఆయన ప్రజలకు వివరించారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ఎంపీ మోడీ పేరు చెప్పి, రాముడు పేరు చెప్పి ఓట్లు దండుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఐదేళ్లలో చేసింది ఏమి లేదు, ఐదు రోజుల్లో తెస్తానన్న పసుపు బోర్డు ఐదు సంవత్సరాలయింది కానీ పసుపు బోర్డు రాలేదన్నారు. ఈ విషయంలో పసుపు బోర్డు ఎక్కడుందో సమాధానం చెప్పాలన్నారు. మళ్లీ మోసం చేయడానికి మోడీ పేరు, రాముడు పేరు అడ్డం పెట్టుకొని వస్తున్న తుపాకి రాముడు లాంటి మాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి, ఎంపీ అరవింద్ వర్షకొండ గ్రామానికి వచ్చారా అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడే రానివారు మళ్లీ ఎలా నమ్ముతారు ప్రజలు ఆలోచించండన్నారు. మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని, ప్రజల పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని, కెసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యం అని గుర్తు చేస్తూ ఒకసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం పార్లమెంటు ఉన్నప్పుడే ఢిల్లీలో ఉంటా.. లేనప్పుడు ప్రజల కోసం గ్రామాల్లోనే ఉంటా అన్నారు. నాయకుడు అనేవాడు మాట ఇస్తే మాట మీద ఉండాలనీ ఈ విషయంలో బిజెపి, కాంగ్రెస్ దొందు దొందే అన్నారు. మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. మళ్లీ అదే తప్పు జరగకుండా ఆలోచించి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలన్నారు. కెసిఆర్ మాట ఇస్తే చేసి చూపుతారని, నాయకుడు అంటే కెసిఆర్.. కావున ప్రజలు గమనించి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. వచ్చేనెల 13 తారీకున పార్లమెంట్ ఎలక్షన్ ఉన్నందున ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గెలిచిన తర్వాత మీకోసం పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డిని భారీ మెజారితో గెలిపించాలి

భారత రాష్ట్ర సమితి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని నిజామాబాద్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కోరారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 37వ డివిజన్ మైసమ్మ మందిరం కెనాల్ కట్ట నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టిఆర్ఎస్ ఎంపీ బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. రాముని కోసం లక్ష్మణుడి లా గణేష్ బిగాల నిరంతరం శ్రమిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో ప్రశ్నించే గొంతును గెలిపించుకోవడమే లక్ష్యమని భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అదేవిధంగా అభివృద్ధి అంటే కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో 50 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించిన ఘనత మాదే అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు, రైతులకు నీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని పది రోజులు కాకముందే కరెంటు కట్, పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీలను అట్టకెక్కిచ్చిందని విమర్శించారు. ఏం చేయాలన్నా టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చూడాలని ప్రజలు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్, డివిజన్ అధ్యక్షుడు ప్యాట సంతోష్, ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, సత్యప్రకాశ్, నరేష్ యాదవ్, డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బడుగు బలహీన శ్రేయస్సు కోరే కాంగ్రెస్ పార్టీకి ఓటద్దాం

మాదిగసంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్రఅధ్యక్షులు కొక్కెర భూమన్న.

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోరే కాంగ్రెస్ పార్టీకి, మాదిగలంతా ఓటేద్దామని మాక్లూర్ కేంద్రములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశములో,మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు, కొక్కెర భూమన్న అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎస్సి వర్గీకరణ చేస్తామని గత 10 సంవత్సరాలుగా మాదిగల ఓట్లు దండుకొని, కాలయాపన చేస్తున్నదని అన్నారు.బీజేపీ కేంద్రములో అధికారం లోకి రాగానే హార్పులకు 1,0000 ఇండ్లు నిర్మిస్తామని,అసైన్ మెంట్ భూములిస్తామని,కల్లిబోల్లి అబద్ధపు మాటలు చెప్పి మాదిగలను మొసం చేసిందని అన్నారు. ఇప్పటికి,పల్లెలకు వెల్లి చూస్తే కాంగ్రేస్ అధికరంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు అసైన్మెంటు భూములు తప్ప, ఏ పార్టీ ఇప్పుడి వరకు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పార్టీ,ప్రభుత్వ అధికారం లో యున్నపుడు మూడెకరాల భూమి అని, డబుల్ బెడ్ రూమ్ లని అబద్ధపు వాగ్దానాలు చేసి, మాదిగలను నిండముంచిందని అన్నారు.బీజేపీ 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగన్ని మారుస్తామంటున్నారు.అలాంటప్పుడు రిజర్వేషన్ ఏమౌతుంది. రాజ్యాంగం మారిస్తే మాదిగలకు ఇచ్చిన హక్కులెటుపోతాయి అని అవేధన వ్యక్త పరిచారు.ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బీజేపీ కి మాదిగలంత ఓటువేయమని అడగడము ఎంతవరకు సమంజసమని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రలలో దళితుల బతుకులు అమౌతున్నాయో మంద కృష్ణకు తెలియదా, మాణిపూర్లో చచ్చిన ఆడబిడ్డల చావుకేకలు, రాజస్థాన్లో దళిత యువకులను బొక్కలిరిగేదా కొట్టినప్పుడు ఏడ్సిన చావుకేకలు వినిపించలేదా అని అన్నారు. అలాంటప్పుడు మందకృష్ణ బీజేపీకి ఓటు వేయమనడం ఎంతవరకు సమంజసమని అన్నారు.%ఱ% కార్యక్రమములో ఈయనతోపాటు,ఆర్మూర్ ఇంచార్జ్ బుచ్చపల్లి దేవయ్య, గంగస్వామీ. అలాగే బాద్గుణ సాయిలు సిర్పొల్ల అబ్బన్న,నక్క రమేష్, మచర్ల రాజేశ్వర్, గుంజల సాయులు,తదితరులు యున్నారు.

ఇంటర్ ఫలితాలలో కస్తూర్బా గాంధీ విద్యార్థుల ప్రతిభ

స్టేట్ ర్యాంకులలో మొదటి ఆరు స్థానాలు వీరికే

మెరిట్ విద్యార్థులను సన్మానించిన డీఈవో దుర్గాప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

2023 - 24 విద్యా సంవత్సరంలో జరిగిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫస్టియర్ లో 68 శాతం ఉత్తీర్ణత సాధించగా సెకండియర్ లో 75 శాతం ఉత్తీర్ణులయ్యారని డిఇఓ తెలిపారు. దీంతో జిల్లా వ్యాప్తంగా మొత్తం 68 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ఆయన వివరించారు. ఇందులో భాగంగా ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో డిచ్పల్లి కేజీబీవీ ఈ చెందిన ఎల్. నందిని 464, ఎల్ శైలజ 464 మార్కులు సాధించారు. అదేవిధంగా సెకండ్ ఇయర్ బైపిసి లో కె. ఆర్థిక 434, ఫస్ట్ ఇయర్ సిఇసిలో బాల్కొండ కేజీబీవీ విద్యార్థి డి. రితిక 472, ఫస్ట్ ఇయర్ ఎం పి హెచ్ డబ్ల్యులో జక్రాన్ పల్లి కి చెందిన కె. రమ్య 488, సెకండ్ ఇయర్ ఎంపీసీలో డిచ్పల్లి కి చెందిన బి. రోజా 961, బైపిసి లో ఏ. శరణ్య 944, సీఈసీ లో నిజామాబాద్ కేజీబీవీకి చెందిన ఆర్. శ్రీవాణి 938, ఎం పి హెచ్ డబ్ల్యు లో బాల్కొండకు చెందిన సిహెచ్ వైష్ణవి 966 మార్కులు సాధించారు. అదేవిధంగా స్టేట్ టాపర్స్ గా డిచ్పల్లికి చెందిన ఎంపీసీ ఫస్ట్ ఇయర్ లో నందిని, శైలజ 464 మార్కులు సాధించి స్టేట్ లో సెకండ్ ర్యాంక్ సాధించారు. బైపీసీలో ఆర్థిక 434 మార్కులు సాధించి ఫస్ట్ ర్యాంక్ సాధించారు. సెకండ్ ఇయర్ సీఈసీలో నిజామాబాద్ కేజీబీవీకి చెందిన ఆర్. శ్రీవాణి 938 మార్కులు సాధించి మూడవ ర్యాంక్ సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎం పి హెచ్ డబ్ల్యు లో జక్రాన్పల్లి విద్యార్థి కే. రమ్య 488 మార్కులు సాధించి ఆరవ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా సిఇసి ఫస్టియర్ లో బాల్కొండ కేజీబీవీ విద్యార్థి డి. రితిక 472 మార్కులు సాధించి ఆరవ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్, జి సి డి ఓ వనిత చేతుల మీదుగా విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.

పండ్ల దుకాణంగా మారిన బస్టాండ్..

ప్రయాణికులకు తప్పని తిప్పలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని పాత బస్టాండ్ లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన బస్టాండ్ కాస్త పండ్ల మార్కెట్ గా మారి పోయింది. ప్రయాణికుల కోసం బస్సు షెల్టర్ ను ఏర్పాటు చేస్తే అందులో వ్యాపారస్తులు పండ్లను నిల్వ చేసుకుంటున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు స్థలం లేక ఎండలో నిల్చోవల్సి వస్తుంది. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పండ్ల వ్యాపారస్తులకు అనుగునంగా బస్టాండుకు వెనకాల ఖాళీ స్థలంలో మున్సిపల్ షెటర్లు నిర్మించి పండ్ల వ్యాపారులకు కేటాయించారు. బస్టాండ్ ముందర ప్రాంతంలో పండ్ల వ్యాపారాలు తోపుడు బండ్లను నిలపకూడదని ఒకవేళ నిలిపితే చర్యలు తీసుకుంటామని గత బోధన్ మున్సిపల్ కమిషనర్ ఖమర్ హైమాద్ హెచ్చరించారు. అయిన పండ్ల వ్యాపారుల తీరు మాత్రం మారలేదు. లక్షలు వెచ్చించి పండ్ల వ్యాపారస్తులకు అనుగునంగా వ్యాపార సముదాయం నిర్మించి ఇస్తే మళ్ళీ రోడ్డులపై దుకాణాలు ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురి చేయడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకుని ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో ఉషోదయ విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు

విద్యార్థులను సన్మానించిన డిఐఈఓ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం ఎంపీసీ చదివిన కథం అంకిత ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది. ఇందులో భాగంగా ఆ కళాశాల విద్యార్థిని కదం అంకిత 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించిందని ప్రిన్సిపల్ ఆనంద్ రెడ్డి తెలియజేశారు. అదేవిధంగా జుక్క పూజ బైపీసీలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించిందని తెలియజేశారు. దీంతోపాటు మొదటి సంవత్సరం చదువుతున్న సిఇసి బాలిక అమీనా బేగం 500 మార్కులకు 491 మార్కులు సాధించిందని తెలియజేశారు. ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న చిక్లా పూజిత 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించిందని తెలియజేశారు. కాగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులందరినీ జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ జిల్లా ఇంటర్ విద్యా కార్యాలయంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ కళాశాల చైర్మన్ సూర్య ప్రకాష్, డైరెక్టర్ దుశ్యంత్, ప్రిన్సిపాల్ ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ సెంటర్ ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ గురువారం ఓట్ల లెక్కింపు కేంద్రమైన సీ.ఎం.సీ కళాశాలను సందర్శించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోల్ అయ్యే ఓట్ల లెక్కింపుతో పాటు నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కూడా సీఎంసీలోనే చేపట్టనున్నారని అధికారులు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను, ఆయా సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు గదులు, పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎంలను భద్రపరిచేందుకు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద చేసిన ఏర్పాట్లు, వసతులను పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు అబ్జర్వర్ కు తెలిపారు. ఆమె వెంట జిల్లా కార్మిక శాఖ అధికారి యోహాన్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, మెప్మా పీ.డీ రాజేందర్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

మలేరియా రహిత సమాజమే మన లక్ష్యం

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం

మలేరియా రహిత సమాజంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యం అని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుదర్శనం పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలోని జాతీయ కీటకం జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక వినాయక నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా స్థాయి మలేరియా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. సుదర్శన్ హాజరై ఈ రాలిని జండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో మలేరియా నియంత్రణకు సంబంధించిన నినాదాలతో వీధుల గుండా కొనసాగి తిరిగి పట్టణ ఆరోగ్య కేంద్రంలో మలేరియా పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. సుదర్శనం మాట్లాడుతూ.. ఈ సంవత్సరం డబ్ల్యూహెచ్ఓ ఇచ్చిన నినాదం మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియా పై పోరాటాన్ని వేగవంతం చేయడం అని అన్నారు. మూడు దోమల ద్వారా ఐదు రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని అందులో మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మెదడువాపు, బోదకాలు అన్నారు. కానీ జిల్లాలో గత సంవత్సరం నుంచి ఒక్క మలేరియా కేసు కూడా నమోదు కాలేదని దీనికి కారణం పరిసరాల పరి శుభ్రత పాటించడం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి లాంటి కార్య క్రమాలు నిర్వహించడం, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ను నిర్వహించడం, రక్తపూతల సేకరణ ఇలాంటి కార్య క్రమాలు క్షేత్రస్థాయిలో ఆశాలు, ఏఎన్ఎంలు, పర్యవేక్షక సిబ్బంది విస్తృతంగా నిర్వహించడం ద్వారానే సాధ్యమైందన్నారు. ముఖ్యంగా మలేరియా వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు పుట్టకుండా, దోమలు కుట్టకుండా, చూసుకోవాలని వ్యక్తిగతగా కుటుంబ పరంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమతెరలను వాడడం, ఇంటి చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాల్లో నీటి నిలువని లేకుండా చూసుకోవడం, ఒకసారి వాడ పడేసిన ప్లాస్టిక్ సంచులు, కప్పులు, టైర్లు, పాత బకెట్లు, తొట్లు, కొబ్బరి బొండాలు, లాంటి వాటిలో నీటి నిలువ లేకుండా శుభ్రపరుచుకోవడం వాటిని తొలగించడం నీటి నిల్వల్లో ఆయిల్ బాల్స్, వినియోగించడం ఇలాంటివి చేయాలని సూచించారు. అదేవిధంగా సమాజ పరంగా తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో మురుగునీటి నిలవలను లేకుండా చూసుకోవడం, తొలగించడం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంతేకాకుండా వ్యాధులు ప్రబలినప్పుడు స్థానిక ఆశ, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం లాంటివి చేయాలన్నారు. ప్రభుత్వ పరంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రతి ఇంటింటిని సందర్శించి జ్వరతో బాధపడే వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వెంటనే చికిత్స అందించడం, మలేరియా రాకుండా జాగ్రత్తలు తెలియజేయడం, నిరంతరం అవగాహన కలిగించడం, రక్తపూతల సేకరణ, సమయానికి చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉంచడం లాంటివి జిల్లాలో విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ మాట్లాడుతూ మలేరియాకు సంబంధించిన వ్యాధి లక్షణాలు జిల్లాలో గతలో, ప్రస్తుతము ఎలాంటి మలేరియా నియంత్రణ చర్యలు చేపడుతున్నదనీ వివరించారు. అదేవిధంగా స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అజ్మతున్నేసా బేగం, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ వెంకట్ రవి, శ్రీనివాస్ నటరాజ్, సిహెచ్ఓ సక్రం, పర్యవేక్షకు రాలు శాంత కుమారి, డిపి ఏఓ శ్రీనివాస్, స్వామి, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ దాఖలు చేసిన 42 మంది అభ్యర్థులు, 90 నామినేషన్లు

స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

చెల్లుబాటు అయిన 32 మంది అభ్యర్థుల నామినేషన్లు

వెల్లడించిన రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10 మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందుపర్చకపోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు. నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్ కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం. డీ. షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితా వాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి. మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

కౌండిన్య గౌడ సంఘం ఆద్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవాలు ప్రారంభం....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో కౌండిన్య గౌడ సంఘం ఆద్వర్యంలో శుక్రవారం రేణుక ఎల్లమ్మ కళ్యాణ ఉత్సవాలను ప్రారంబించారు. శుక్రవారం నుండి ఈనెల 30వ తేదీ వరకు 5రోజుల పాటు వివిద కార్యక్రమాలు నిర్వహించడానికి నిర్వహకులు ఏర్పాటు చేశారు. ఇందులో బాగంగా గౌడ కులస్తులు గడపావనపూజ, గౌడకులస్తుల ఇళ్లలో జోగేత్తే, వేయికళ్ల బోనము ఏడంత్రాల బోనము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యకరమాలను గౌడ కులస్తులు వాడవాడలా మేళతాలాలతో ఆటపాటలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఠానాకలాన్ విద్యార్థికి రాష్ట్రస్థాయి మార్కులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామానికి చెందిన సాయి అంజన్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించాడు. ఠానాకలాన్ గ్రామానికి చెందిన రానవీర్ గౌడ్ స్వప్న దంపతుల కుమారుడు సాయి అంజన్ హైదరాబాద్ లోని నారాయణ పార్టీ క్యాంపస్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదివాడు. ఫలితాల్లో 470 మార్కులకు గాను 467 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులో నిలిచాడు. ఈమేరకు సాయి అంజన్ ను గ్రామస్తులు అభినందించారు.

ఎడపల్లి మండల విద్యార్థినికి రాష్ట్రస్థాయి మార్కులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన దేగ్లూర్ రోచిష్ణ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించింది. మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన దేగ్లూర్ పోశెట్టి,విజయలక్ష్మి దంపతుల కూతురు రోచిష్ణ హైదరాబాద్ లోని ఇంపల్స్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదివింది. ఫలితాల్లో 470మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులో నిలిచింది. ఈమేరకు రోచిష్ణను గ్రామస్తులు అభినందించారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు ఉంటుంది

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖాలేద్ అహ్మద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖాలేద్ అహ్మద్ పిలుపునిచ్చారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విక్కి యాదవ్ అధ్యక్షతన కాంగ్రెస్ భవన్ లో యువజన్ కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖాలేద్ అహ్మద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రామర్తి గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులు కష్టపడి పని చేసి జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అప్పుడే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయం సులభం అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు ఉంటుంది అని, భాజపా తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియపరిచేలా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు రవీందర్, ముద్దసీర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబుద్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్, అన్సారీ, జిల్లా కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్ర బాబు, ప్రీతం, ఫర్హాన్, మండల, గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోటీ చేసే అభ్యర్థి భవితవ్యాన్ని నిర్దేశించేది మహిళా ఓటర్లే

త్రిబుల్ తలాక్ ను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పండుతుంది

మహిళా శక్తి సమ్మేళనంలో బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి భవితవ్యాన్ని నిర్దేశించేది మహిళా ఓటర్లేనని, మహిళల ఓటు కీలకం అని, ఏ పార్టీ అభ్యర్థి గెలవాలన్నా మహిళల ఓట్లే గెలుపు కోసం దోహదపడతాయని భారతీయ జనతా పార్టీ సిట్టింగ్ ఎంపీ, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. నగరంలోని ఆర్మూర్ రోడ్డులో గల శ్రీరామ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సమ్మేళనం కార్యక్రమానికి ధర్మపురి అరవింద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే హిందూ మహిళలు ప్రమాదంలో పడతారని అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ తలాక్ బిల్లును తమ బిజెపి ప్రభుత్వం తెస్తే దాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుందని విమర్శించారు. తాము త్రిబుల్ తలాక్ ప్రస్తావన ఇచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూనే ఉందని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి మహిళలు ఓటు వేస్తే హిందువు మహిళలు తమ ఆత్మ గౌరవాన్ని, భద్రతను కోల్పోవాల్సి వస్తుందని ఆయన గుర్తు చేశారు. దేశంలో జరిగే ఏ ఎన్నికలైన మహిళ ఓటు బ్యాంకు కీలకమని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేది కేవలం మహిళా ఓటర్లేనని స్పష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గంలో బిజెపికి మహిళా మోర్చా తరపున పెద్ద ఎత్తున మహిళలు మద్దతు తెలుపుతున్నారని, దీన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేనని, మహిళా సాధికారత కోసం పాటుపడతారని అన్నారు. అదేవిధంగా అర్బన్ నియోజకవర్గం నుంచి అరవింద్ సమక్షంలో మహిళలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కుల చారి, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పంచ రెడ్డి ప్రవళిక, బిజెపి జగిత్యాల ఇన్చార్జి భోగ శ్రావణి, మహిళా కార్పొరేటర్లు నిచేంగ్ లతా కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి..

రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పార్లమెంటు ఎన్నికలలో నిజామాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బోధన్ పట్టణ కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ తూము శరత్ రెడ్డి ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని 12వ వార్డు గాంధీ నగర్ కాలనీలో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీకాంత్ గౌడ్, మీర్ నజీర్ అలీ, ఇమ్రాన్, దాము, గంగాధర్ గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ప్రమోద్, హరికాంత్ చారి, ప్రసాద్, హర్షద్ పాషా, శర్ఫుద్దీన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ లో సత్తా చాటిన తైక్వాండో విద్యార్థి

436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించిన సాయి ప్రసన్న

తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బాధవత్ సాయి ప్రసన్న ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ బైపిసీలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో సెకండ్ ర్యాంక్ సాధించింది. తైక్వాండో కోచ్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న సాయి ప్రసన్న రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. క్రీడల్లో రాణించడంతోపాటు చదువులోనూ రాష్ట్ర స్థాయి లో ర్యాంక్ సాధించడం గొప్ప విషయం అన్నారు. ఆత్మ రక్షణ కోసం తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ లో పలుమార్లు ప్రత్యేక గుర్తింపు సాధించిన సాయి ప్రసన్న ఏకంగా రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ ర్యాంక్ సాధించడం గమనార్హం అన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జేసీఐ ఇందూర్ అధ్యక్షుడు కె. మనోజ్ కుమార్ తైక్వాండో విద్యార్థికి రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించడం అభినందనీయమని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సాయి ప్రసన్నను నిజామాబాదు తైక్వాండో అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సుభాష్ రెడ్డి, జైపాల్, ప్రదీప్, నాగేందర్, నేహా తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన పలువురు బిఆర్ఎస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, చెన్నూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ జాడి సురేఖ తిరుపతి, నాయకులు గర్రెపల్లి శాంతా వెంకట నరసయ్య, కమ్మల శ్రీనివాస్ లు శుక్రవారం బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ నాయకత్వంలో బిజెపి పార్టీలో చేరారు. హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి వీరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, చెన్నూరు అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, అదిలాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డాక్టర్ సుదర్శనం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్య విభాగం

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని నిజామాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎం. సుదర్శనం ఆదేశించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పీ సిపిఎన్డిటి ఆక్ట్ (గర్భస్తపూర్వ గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం) జిల్లాస్థాయి సలహా సంఘం సమావేశం డిఎంహెచ్ఓ కార్యాలయం లోని డిఎం అండ్ హెచ్ ఓ చాంబర్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం. సుదర్శనం మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించడమే కాకుండా మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా సమాఖ్య మొదలగు వారి ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని సమావేశాల్లో లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై, లింగ సమానత్వము, లింగ వివక్ష, బేటి బచావో బేటి పడావో పై అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా మహిళలకు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం ల ద్వారా గృహ సందర్శనలో, అమ్మఒడి కార్యక్రమంలో ఆడపిల్ల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గత మీటింగ్ నుంచి ఇప్పటివరకు వైద్య సిబ్బందికి, పర్యవేక్షక సిబ్బందికి డివిజన్ల వారీగా అవగాహన నిర్వహించడమే కాకుండా డిగ్రీ స్థాయిలో మహిళా కళాశాలలో పిసిపి ఎన్ డి టి ఆక్ట్ పై భేటీ బచావో భేటీ పడావో పై అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. అదేవిధంగా కన్వర్జెన్సీలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్, వివో ప్రసిడెంట్లకు అన్ని మండలాల్లో భేటీ బచావో బేటి పడావో, లింగ వివక్ష, లింగసమానత్వం పై ఒకరోజు అవగాహన వర్క్షాప్ నిర్వహించినట్లు తెలిపారు. న్యూ స్కానింగ్ సెంటర్స్ రిజిస్ట్రేషన్ కోసం మనకు మూడు, రెన్యువల్ రిజిస్ట్రేషన్ కోసం 11, క్యాన్సలేషన్ ఆఫ్ స్కానింగ్ సెంటర్స్ గా మూడు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారి వారి అభిప్రాయాలని తెలియజేయడమే కాకుండా కమిటీ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్స్ రోహిణి, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ శరణ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ శ్రావణి, వివో డాక్టర్ వెంకటేష్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీలత, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రాధా, స్వచ్ఛంద సేవా సంస్థ నుంచి ఆరోగ్య చైతన్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, మెప్మా నుంచి కల్పన, ఐసిడిఎస్ నుంచి సౌమ్య, డెమో గంగాధర్, ఏవో చందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

మే డే రోజున సెలవు దినంగా ప్రకటించాలి

యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి

యూనియన్ ప్రధాన కార్యదర్శి బికోజి

తెలంగాణ యూనివర్సిటీలో 138వ మేడే పోస్టర్స్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మే 1వ తేదీన జరుపుకునే కార్మిక దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ యూనివర్సిటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి బికోజి అన్నారు.తెలంగాణ యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐఎఫ్టియు అనుబంధం) ఆధ్వర్యంలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ కళాశాల ముందు 138వ మేడే పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి బికొజి మాట్లాడుతూ కార్మిక వర్గ హక్కుల కోసం పోరాడి ప్రపంచ వ్యాప్తంగా అనేక కార్మిక హక్కులను సాదించుకోవటం జరిగిందని, హక్కుల పోరాటంలో చికాగో కార్మికులు తమ ప్రాణాలను అర్పించారని, నేడు పాలకులు హక్కులను కాలరాస్తూ కార్మిక వ్యతిరేక విధానాలనూ తీసుకువస్తున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని, శ్రమ దోపిడి జరుగుతుందని, ఉద్యోగ భద్రత లేదని కావున చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తి తో హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా మేడే 1న సెలవు దినం ప్రకటించాలని, 138 వ మేడే నూ పెద్దఎత్తున జరిపి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మధులిక, సభ్యులు సుధీర్, డాక్టర్ రవీందర్ నాయక్, రమేష్ గులాబ్, గంగాధర్,జమున,రాణి, భవాని,శ్యామ్ పాల్గొన్నారు.

అబ్జర్వర్ సమక్షంలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో పూర్తి చేశారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఎన్.ఐ.సి హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. జనరల్ అబ్జర్వర్ ఎలిస్ వజ్ ఆర్ ర్యాండమైజేషన్ ను నిశితంగా పరిశీలించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులను, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.వీరికి ఇప్పటికే ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై మొదటి విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని, మే 1, 2వ తేదీలలో రెండవ విడత శిక్షణకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అబ్జర్వర్ దృష్టికి తెచ్చారు. రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని, పోలింగ్ కేంద్రాలకు కేటాయించబడిన ప్రతి బృందంలో ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఎన్ ఐ సి అధికారి రవికుమార్, ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఈనెల 27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పిలుపునిచ్చారు. తెలంగాణ సోషల్ డెమోక్రటిక్ పురం (టిడిఎస్ఎఫ్) జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ రోడ్డులో గల క్లాసిక్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీ.డీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ఐ.ఎన్.ఎం రాష్ట్ర బాధ్యులు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజల మధ్య విద్వేషాలను రగిల్చి గత పదేళ్లుగా దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. తాజాగా జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో మోడీ మరింత తీవ్రంగా మత విద్వేషాలను రెచ్చగొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే ప్రజల్ని రెచ్చగొట్టి ఓట్లు పొందాలని కుట్రలు చేస్తున్నారన్నారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీ పార్టీనీ పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘం భవనంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, యువత, కార్మిక, కర్షకులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న,సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు భూమయ్య, సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా నగర కార్యదర్శి ఎం. సుధాకర్, ఎన్సిపిఐయు రాజశేఖర్, ఆర్ఎస్పి బాధ్యులు అనిల్ ప్రజాసంఘాల నాయకులు సాయరెడ్డి, జే. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల పని వేళలు మార్చండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వేసవికాలం అధిక ఉష్ణోగ్రతలతో సింగరేణి కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ, అనారోగ్యం పాలు అవుతున్నారని యాజమాన్యం వెంటనే స్పందించి, కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యాజమాన్యం ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసీ సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వలేదని, దీంతో నిర్ణయాత్మక సమావేశాలు జరగక కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆరోపించారు. వేసవికాలం ఎండ అధిక ఉష్ణోగ్రతలతో కార్మికులు అనారోగ్యం పాలు కాకుండా ఉండేందుకు యాజమాన్యం వెంటనే పని వేళలు మార్చాలని కోరగా ఏరియా యాజమాన్యాన్ని కోరిన పట్టించుకోవడంలేదని,కార్పొరేట్ నుండి ఆదేశాలు రావాలని మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అధిక ఉష్ణోగ్రతలకు ఓర్చి సింగరేణి కార్మికులు కష్టపడి విధులు నిర్వహిస్తున్నారని, పనివేళలో మార్పిస్తే ఎంతో కొంత ఉపశమనం కలుగుతుందని కోరినప్పటికీ, ఏసీ గదుల్లో కూర్చుండే అధికారులు స్పందించడం లేదని, దీనితో కార్మికులపై వారికున్న శ్రద్ధ తేటతెల్లమవుతుంది విమర్శించారు.వేసవి తాపానికి కార్మికులు అనారోగ్యం పాలై,వారికి ఏమైనా జరిగితే సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఓసీపీలలో వాటర్ స్ప్రే కొరకు మూడు ట్యాంకర్ల నడపాల్సి ఉండగా కేవలం ఒక్క ట్యాంకర్ తోనే వాటర్ స్ప్రే చేయించడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి, కార్మికుల పని వేళలు మార్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కె.పి.హెచ్.బిలో కాంగ్రెస్‌కు ప్రజలు నీరాజనం

పట్నం సునీత మహేందర్ రెడ్డి కి అనూహ్య స్పందన

ప్రచారంలో టీ కాస్తు, దోష వేస్తూ, ప్రజలతో మమేకమై ముందుకు

మహిళ లోకం నుండి విశేష స్పందన

టైమ్స్ అఫ్ వార్త- కూకట్ పల్లి

పార్లమెంటు ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నిర్వహించిన ప్రచారానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎల్ఐజి, ఎంఐజి ఫ్లాట్స్ ప్రాంతంలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి అయిన తనకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. మహిళా అభ్యర్థి కావడంతో మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి స్వాగతం పలికారు. ప్రజలతో మమేకం కావాలన్న ఉద్దేశంతో టీ సెంటర్ వద్ద టీ కాసి తాగడం విశేషం. గతంలో మరప్పుడు లేని విధంగా కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ప్రజల నుండి ఆశించినంతగా స్పందన రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెలివేరుస్తోంది.ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల ఆమెతో అధికారంలోకి వచ్చిందని ఇప్పటికే ఐదు గ్యారంటీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పరిష్కరించారని ఎన్నికల తర్వాత మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బి అధ్యక్షులు తూము వేణు, జస్వంత్ రావు,(దేశాలు) ప్రవీణ్ కుమార్ 114 డివిజన్ అధ్యక్షులు. బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ ,పొన్నం రజిత, మేకల మైకల్, సంజీవ్ రావు, అరవింద్ రెడ్డి, ఫణీంద్ర ,రాజేష్ గౌడ్, శ్నలినీకాంత్, భీమ్రావు, మారుతి,వాణ,సుజాత,నిర్మల,వెంకటేశ్వరరావు,నాయకురాలు,కాంగ్రెస్ ,పాలొన్నా రు..

మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముత్యాల యాదిరెడ్డి పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

మే డే అంటే ఒక ఆశ మేడే అంటే ఒక శ్వాస, శ్రమను నమ్ముకున్న శ్రమజీవులందరి పండుగ రోజు అని, మనుగడ కోసం భవిష్యత్తు కోసం నెత్తుటి మడుగులపై సాగించిన పిడికిలి అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ముత్యాల యాదిరెడ్డి అన్నారు. 138వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి, ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం 138వ మే డే దినోత్సవ గోడపత్రికను ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ముత్యాల యాదిరెడ్డి ముందుగా మేడే గోడపత్రికను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మే 1న ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) జరుపుకోవడం జరుగుతుంద న్నారు. మే డే అంటే ఒక్కరోజు జెండా ఎగురవేసి నినదించడం కాదని, శ్రమను నమ్ముకున్న శ్రమజీవులు కష్టాన్ని నమ్ముకున్న కార్మికుల పండుగ రోజు అన్నారు. కావున శ్రామికులు కార్మికులు పార్టీ శ్రేణులు ఏఐటీయూసీ నాయకులు మేడే కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆమనగంటి వెంకన్న, ఏఐటియుసి అబ్దుల్లాపూర్మెట్ మండల అధ్యక్షులు దాసరి ప్రసాద్,డవుల రాములు, పున్నాల యాదగిరి, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, పుల్లయ్య,నిరంజన్, భిక్షం నాయక్, చాకలి నరసింహ,బట్టల అనసూయ,వినోద్ నాయక్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

ఆర్మూర్‌లో గెలిస్తే ఎక్కడైనా గెలుస్తారు

కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఓట్ల కోసమే ఇక్కడికొచ్చిండు

ఎంపి అర్వింద్‌ను పసుపు బోర్డు పేరుతో రైతులకు మోసం చేసిండు

గ్రామాలలో రానియకుండా అడ్డుకున్నరు

ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా

ఆర్మూర్ ప్రజలతో విడదీయరాని బంధం ఉంది

బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మర్యాదకు, మంచితనానికి మారు పేరు ఆర్మూర్ ప్రజలు అని, ఇక్కడ సక్సెస్ అయితే ఎక్కడైనా సక్సెస్ అవుతారని, ఈ నియోజకవర్గ ప్రజలతో 30 ఏళ్ళ అనుబంధం ఉందని బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ఆర్మూర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు ఏదో ఒక బందంను ఏర్పరుచుకొని ఆదరిస్తారని, 1994లో స్వతంత్ర అభ్యర్థిగా పోటి చేసినప్పుడు ఏ పార్టీలో పొత్తు పెట్టుకోలేదన్నారు. స్వంత ఖర్చులతో వాహనాలు ఏర్పాటు చేసుకొని ఎన్నికల ప్రచారం నిర్వహించినా.. గెలుపుకోసం కృషి చేసిన ఘనత ఆర్మూర్ ప్రజలది అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనంలో కూడా చాల మంది అభిమానులు నన్ను గెలిపించుకోవాలని చేసిన ప్రయత్నంలో దాదాపు 34 ఓట్లు వచ్చాయని గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో బాన్సువాడలో పోటి చేసి విజయం సాధించానని, బాన్సువాడలో పోటి చేయడానికి టికెట్ ఇస్తే ఇక్కడి వారు ఎంత బాధపడ్డారో తెలుసన్నారు. ఇక్కడి నుంచి అభిమానులు ప్రతి రోజు ఉదయం 100 కార్లలో వచ్చి సాయంత్రం 5గంటల వరకు బాన్సువాడలో ప్రచారం చేసి నా గెలుపు కోసం కృషి చేసారన్నారు. చాలా మంది బాజిరెడ్డి బాన్సువాడలో గెలువడని, ఇక అయిపోయిందని చెప్పారని, కానీ నాకు ధైర్యం ఇచ్చింది ఆర్మూర్ ప్రజలే అని గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉండి ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్‌ను గెలిపించుకున్నానని అన్నారు. ఆర్మూర్ ప్రజలకు నాకు 20ఏండ్ల గ్యాప్ వచ్చిందని బాన్సువాడ తర్వాత నిజామాబాద్ రూరల్‌కు వచ్చానని గుర్తు చేశారు. ముఖ్యమంత్రికి సన్నిహితునిగా ఉన్నానని, ఆర్మూర్ పక్క నియోజకవర్గమే నిజామాబాద్ రూరల్ అని ఎప్పుడు ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డితో కలిసి మాట్లాడేవాన్ని అన్నారు. కేసిఆర్ నాపై నమ్మకంతో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేయడానికి అవకాశం కల్పించారని అన్నారు. పార్లమెంట్ స్థానానికి ముగ్గురు పోటి చేస్తున్నారని కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్ రెడ్డి, బిజేపి అభ్యర్థిగా అర్వింద్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తాను పోటి చేస్తున్నాని అన్నారు. జీవన్ రెడ్డికి నిజామాబాద్‌తో సత్సంబందాలు లేవని, కానీ బిజేపి, బిఆర్ఎస్ తరపున నేను ఉన్నానని, మా గురించి జిల్లా వాసులకు బాగ తెలుసన్నారు. జీవన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలిచి నిజామాబాద్‌కు ఎప్పుడైనా వచ్చిండా అని ప్రశ్నిస్తూ మన ప్రాంత ప్రాతినిధ్యం వహించే వ్యక్తి ఎప్పుడు రాలేదన్నారు. ఎలక్షన్ సందర్భంగా వచ్చి ఇప్పుడు తిరుగుతున్నాడని అన్నారు. బిజేపి నుంచి అర్వింద్ ఉన్నాడని పార్లమెంట్‌లో దాదాపు 500పైన ఎంపిలు దేశవ్యాప్తంగా ఉన్నారని, ఎవరైనా దేశంలో ఎంపిలపై దాడులు చేశార అని ప్రశ్నించారు. ఆర్మూర్ పసుపు రైతులకు మోసం చేసినందుకు ఆర్మూర్ ప్రాంతంలోని గ్రామాల్లో రావద్దని జనం కొట్టారన్నారు. అందుకే గ్రామాలకు రాకుండా సోషల్ మీడియాలో కనిపిస్తాడని అన్నారు. బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి గురించి మీకు తెలుసని అన్నారు. ఇచ్చిన మాట తప్పని వ్యక్తిగా గుర్తింపు ఉందన్నారు. అందుకే అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే తనను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి, జడ్పీ చైర్మన్ విఠల్రావు, బోధన్ ఎమ్మెల్యే షకీల్ సతీమణి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం లో ఈటెల ముందంజ..

అడుగడుగునా ప్రజలు బ్రహ్మ రథం

ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం : వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

టైమ్స్ అఫ్ వార్త- కూకట్ పల్లి

మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కి రోజురోజుకు ప్రజల మద్దతు పెరుగుతూ వస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ నందు ఈటెల రాజేందర్ డోర్ టు డోర్ ఎన్నికల ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి త్వరలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఈటల రాజేందర్ ని భారీ మెజారిటీతో గెలిపిస్తే మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని, అదేవిధంగా పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిజెపికి ఈసారి ప్రజలు బ్రహ్మరథం పట్టాలని సూచించారు. గడచిన పదేళ్ల అభివృద్ధిని చూసి మోదీ నాయకత్వాన్ని గుర్తించి ఓటు వేయాలని, అదేవిధంగా రేపటి తరాలకు మంచి భవిష్యత్తు అందాలంటే ఒక బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ర్యాంకర్ ను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించిన కంచర్ల అఖిల అనే విద్యార్థిని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన అఖిల గత రెండు రోజుల క్రితం వెల్లడించిన ఇంటర్ ఫలితాలు బైపిసి లో 990 మార్కులు సాధించి రాష్ట్రంలో మూడో స్థానం దక్కించుకుంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆ విద్యార్థిని అభినందిస్తూ సన్మానించారు. గతంలో అనారోగ్యానికి గురైతే మాజీ ఎమ్మెల్సీ కవిత ద్వారా 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించి వైద్య సేవలు అందించారు. అనారోగ్యంతో ఉన్న బాలిక ఆరోగ్యం మెరుగు అవడం తిరిగి ఇంటర్లో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బొల్లిపల్లి మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి నరసింహులు, మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు సాయ గౌడ్, గైని రమేష్, బాల్ రెడ్డి , లింగాల శ్రీనివాస్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు

కుస్తీ పోటీలను తిలకించిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి....

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడబీ

భేతాళస్వామి ఆలయ కమిటీ ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలను తిలకించి, విజేతలకు బహుమతులు అందించిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , బారాస పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. వారివెంట రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు డి. అంజిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ ఎర్వల కృష్ణా రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

రెండో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

జరగనున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పట్టణానికి చెందిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్ శుక్రవారం రెండో సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ముందుగా మండలంలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ను నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేముల వీరేందర్, కళ్యాణపు చిట్టిబాబు, చల్లూరి శ్రీహరి, సాతారపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ఆశీస్సులతో నిజామాబాద్ ఎంతో అభివృద్ధి

మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడానికి ఎంపీగా అరవింద్ ను గెలిపించుకోవాలి

ఎంపిగా సమర్థ వంతమైన నాయకుడు ధర్మపురి అరవింద్

ఎంపీ అరవింద్ నీ భారీ మెజార్టీతో గెలిపించండి

ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

భారత ప్రధానిగా నరేంద్ర మోడీని మూడవసారి నిలబెట్టేందుకు ఇందూరు పార్లమెంటు అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ను గెలిపించుకోవాలని, నిజామాబాద్ జిల్లాకు చెందిన ధర్మపురి అరవింద్ సమర్థవంతమైన నాయకుడని, మోడీ ఆశీస్సులతో నిజామాబాద్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, గత ఎన్నికల్లో కంటే రెట్టింపు మెజారిటీతో అరవింద్ ను గెలిపిస్తారని నమ్మకం ఉందని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ థామి అన్నారు. భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ నామినేషన్ దాఖలు చేయడంలో భాగంగా పాత కలెక్టరేట్ మైదానంలో నిర్వహించిన విజయ సంకల్ప సభ కార్యక్రమానికి ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ బహిరంగ సభలో పుష్కర్ సింగ్ మాట్లాడుతూ... తెలంగాణ ఒక దేవ భూమి అని, ఈ నేలకు కోటి వందనాలు అని అన్నారు. మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి బాటలో నడుస్తుందని, దేశ రక్షణ విషయంలో సైనికులు స్వేచ్ఛగా వ్యవహరించ గలుగుతున్నారు అని తెలిపారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో తీవ్రవాదులను అంతం చేయలేకపోయారని గుర్తు చేశారు. మోడీ పాలనలో ఒకే దేశం ఒకే న్యాయం అమలు అవుతుందని, అందుకు దశాబ్ద కాలం పాలన నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను మైనార్టీ సంక్షేమం కోసం వాడుతారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హీన చరిత్రను వినేందుకు దేశ ప్రజలు సిద్ధంగా లేరని ప్రియాంక గాంధీకి చెబుతున్నా అని పుష్కర్ సింగ్ అన్నారు. దేశంలోని 140 కోట్ల భారతీయులను సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తూ మోడీ పరిపాలన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో ముఖ్యంగా నిజామాబాద్ జిల్లాలో నాలుగు దశాబ్దాల పసుపు రైతుల ఆకాంక్షను నెరవేర్చామని, పసుపు బోర్డు ఏర్పాటు పై ప్రధాని మోడీ ప్రకటన చేసి ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆసియా ఖండం ప్రజలకు చక్కెరను అందించిన బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఒకవైపు మోడీ ప్రభుత్వం దేవభూమి పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుంటే, ముస్లిం పర్సనల్ లా అమలుకు కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోందన్నారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రితో కలిసి నాలుగోసారి నామినేషన్ వేసిన అరవింద్ కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రజలను దోచుకునే పార్టీలు అని, ఈ రెండు పార్టీలు ఒకటే అని ఆరోపించింది. అబద్దపు హామీల నుంచి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, హామీలను అమలు చేయలేక చేతులు ఎత్తివేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో 2 జీ స్పెక్ట్రాం, 3 జీ స్పెక్ట్రాం కుంభకోణాలతో పాటు, నేషనల్ హెరాల్డ్ పేరిట జరిగిన కుంభకోణాలు ప్రజలు మర్చిపోలేదు అన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఉన్న బీఆర్ నేతలపై కాంగ్రెస్ ఎందుకు చర్యలు తీసుకోవటం లేదు అని ప్రశ్నించారు. రెండు పార్టీలు పరస్పర ఒప్పందాలు చేసుకున్నాయని దుయ్యబట్టారు. మోడీని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటవుతున్నాయని, విదేశాల నుంచి వీరికి ఫండింగ్ కూడా వస్తుందని ఆరోపించారు. నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్న ధర్మపురి అరవింద్ ను ఆదరించాలని కోరారు. అరవింద్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మోడీని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉంటుందని అన్నారు. అనంతరం ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు జరిగిన సభలో పార్టీ ముఖ్య నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ కులచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు పల్లె గంగారెడ్డి, ఏలేటి అన్నపూర్ణ, వడ్డీ మోహన్ రెడ్డి, న్యాళం రాజు, ప్రకాష్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, గద్దె భూమన్న, పోతనకర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన మాజీ స్పీకర్ పోచారం

మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసనసభ సభాపతి, మాజీ మంత్రి,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రెడ్డి , బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ,పోచారం సురేందర్ రెడ్డి. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఏ - వన్ గార్డెన్ లో దాసరి నాగయ్య కుమారుడు కృష్ణ వివాహానికి హాజరై నూతన వధూవరులు కృష్ణ - వర్షిత లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ మాజీ ఎంపీటీసీ పత్తి శ్రీకాంత్ నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్ లో ఉదయ్ కుమార్ కుమారుడు అఖిల్ వివాహానికి హాజరై నూతన వధూవరులు అఖిల్ - శ్రియ లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మీన గార్డెన్ లో మీర్జాపూర్ మాడ మారుతి ప్రశాంత్ వివాహానికి హాజరై నూతన వధూవరులు ప్రశాంత్ - సింధు ల కు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో మైలారం గ్రామస్థులు బొట్టే రమేష్ కుమార్తె లాస్య వివాహానికి హాజరై నూతన వధూవరులు లాస్య - జైపాల్ యాదవ్ లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. రైతునగర్ జనరల్ ఫంక్షన్ హాల్‌లో అన్నారం గోపాల్ రెడ్డి కుమార్తె - కుమారుడు పూజ , హర్షిత్ ల నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. దామరంచ గ్రామం చిన్న సాయిలు కుమార్తె అర్చన నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామం అంజయ్య కుమారుడు వెంకటేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులు వెంకటేష్ - అంజలి లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వర్ని మండలం మల్లారం గ్రామం యాద గౌడ్ కుమారుడు సతీష్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులు సతీష్ గౌడ్ - స్నేహ లకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక బారాస ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు. వర్ని మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో జాకోర వెంకట్ రెడ్డి కుమారుడు కృష్ణ కాంత్ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు కృష్ణ కాంత్ రెడ్డి - యోగిత గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు బోధన్ నియోజకవర్గం ఏడపల్లి మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్ లో వల్లభాపూర్ శ్రీనివాస్ గౌడ్ కుమార్తె నిహారిక వివాహానికి హాజరై నూతన వధూవరులు నిహారిక - సందీప్ గౌడ్ గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. చందూర్ మండల కేంద్రం సాయిలు గారి సాయి దేవ హర్ష - విశాల్ గార్ల నూతన వస్త్రధారణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చందూర్ మండల కేంద్రంలో రాజు గారి కుమారులు సాకేత్ , చేతన్ గార్ల నూతన వస్త్రధా రణ కార్యక్ర మానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ వివాహాది శుభకార్యాలలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు పోచారం వెంట ఉన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

క్రీడలకంటే విలువైనది ఏదీ లేదు

అదే స్థలంలో అన్ని క్రీడలకు వేదికగా స్టేడియం నిర్మించుకుందాం

జిల్లా క్రీడారంగ సమస్యలపై పూర్తి అవగాహన, అనుభవం ఉంది

ఎంపీ ఎన్నికల అనంతరం క్రీడల కోసం నిధులు కేటాయిస్తాం

క్రీడా సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

ఎంతటి విలువైన స్థలమైనప్పటికీ క్రీడల కంటే విలువైనది మరొకటి లేదని, క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా సౌకర్యాలను పెంచడంతోపాటు క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ మీటింగ్ హాల్లో క్రీడా సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను స్వయంగా కరాటేలో బ్లాక్ బెల్ట్ క్రీడాకారుడినని, వివిధ క్రీడల్లో ప్రాతినిధ్యం వహించిన అనుభవం ఉందన్నారు. అయితే క్రీడా వ్యవస్థలోనే ఎన్నో రాజకీయాలు జరుగుతున్న సందర్భాలు పలుచోట్ల సర్వసాధారణమయ్యాయి అన్నారు. దీంతో క్రీడాకారులు క్రీడా వ్యవస్థ పూర్తిగా దిగజారిపోయిన పరిస్థితి నెలకొనడం చాలా బాధాకరమన్నారు. దశాబ్దాలుగా జిల్లాలో క్రీడా సౌకర్యాలు లేకపోయినప్పటికీ వాళ్ళు క్రీడాంశాలలో అనుభవజ్ఞులైన శిక్షకుల సుశిక్షణలో ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ జిల్లా కీర్తిని ఖ్యాతిని చాటడం గొప్ప విషయం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి క్రీడలపై ఎంతో ఆసక్తి ఉందని, ఫుట్బాల్, క్రికెట్ క్రీడాంశాల్లో పలు స్థాయిలలో ప్రాతినిధ్యం వహించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల చేపట్టిన పాదయాత్రలో ఆయన జిల్లా కేంద్రంలోని డిఎస్ఏ మైదానంలో ఫుట్బాల్ ఆడిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. క్రీడలపై తనకు ఉన్న మక్కువతో క్రీడల కోసం నిధులు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నారని అన్నారు. నిజామాబాద్ లో ఎంతోమంది మట్టిలో మాణిక్యాలు క్రీడాకారులు ఉన్నారని, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగినప్పటికీ నిజామాబాద్ లో వారికి ప్రాక్టీస్ కోసం స్టేడియం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అయితే గతంలో నిజామాబాద్ జిల్లా కబడ్డీకి పెట్టింది పేరని, అప్పటి క్రీడాకారులను ఆయన గుర్తు చేసుకొని సంతోషించారు. కానీ బీఆర్ఎస్ పదేళ్లలో ఎన్నడు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా స్టేడియం ఏర్పాటు చేస్తామని అన్నారు. పాత కలెక్టరేట్ మైదానంలో కళ భవనం, అవసరమైతే దానికి అనుకొని ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయ స్థలాన్ని కలుపుకొని విశాలమైన విస్తీర్ణంలో క్రికెట్, ఫుట్బాల్ తో పాటు ఇతర క్రీడలు ఆడుకునేందుకు స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా క్రీడా సౌకర్యాలను మెరుగుపరుస్తూ హైదరాబాద్ లోని లాల్ బహదూర్ స్టేడియం నగర నడిబొడ్డున ఉన్న విధంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సైతం లాల్ బహదూర్ స్టేడియంలో తలపించే విధంగా అలాంటి స్టేడియం నిర్మించి క్రీడాకారులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించే ఆలోచనలో ఉన్నామన్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న జీవన్ రెడ్డి లాంటి గొప్ప శక్తి గెలిస్తే క్రీడల కోసం నిధులు తేవడంలో ముందుంటారన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తే మరెన్నో పథకాల సాధిస్తారని ఇక్కడి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులు హాకీలో ఎండల సౌందర్య, ఫుట్బాల్లో గూగుల్ సౌమ్య, బాక్సింగ్ లో నిఖత్ జరీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ లు నిదర్శనం అన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ నరాల రత్నాకర్ మాట్లాడుతూ.. పాత కలెక్టరేట్ మైదానంలో కళ భవనం స్థానంలో ఇంటిగ్రేటెడ్ స్టేడియం కట్టాలని ఆలోచన చేస్తున్నామని, ఎలక్షన్ తరువాత మీ నుంచి నిధుల ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అరు ఎకరాలలో స్థలం ఉన్నదని, దాని అభివృద్ధి కోసం కృషి చేయలని కోరారు. ఈ కార్యక్రమంలో సెపక్ తాక్రా జిల్లా అధ్యక్షుడు, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ వేణు, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నరాల రత్నాకర్, రెజ్లింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు భక్త వత్సలం, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఎ. లింగయ్య, కార్యదర్శి బొబ్బిలి నర్సయ్య, క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జావిద్ అక్రమ్, ప్రవీణ్ రెడ్డి, కైసర్, ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి జావిద్ అహ్మద్, ఊషు అసోసియేషన్ జిల్లా రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ ఉమర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రాజా గౌడ్, రెజ్లింగ్ సెక్రటరీ సురేష్, తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్, సెపక్ తక్రా కార్యదర్శి సంజీవరెడ్డి, ఫుట్బాల్ కోచ్ నాగరాజ్, వివిధ క్రీడల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాలపై సమీక్షా సమావేశం.

హాజరైన టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్.

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి మైనంపల్లి హనుమంతరావు నివాసంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలు హాజరయ్యారు. పార్లమెంట్ పరిధిలో రోజు వారీగా చేపట్టాల్సిన ఎన్నికల ప్రచారాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ తో పాటు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,కూన శ్రీశైలం గౌడ్,ఆయా నియోజకవర్గాల ఇన్చార్జిలు పరమేశ్వర్ రెడ్డి,బండి రమేష్, వజ్రేష్ యాదవ్,కొలను హనుమంత్ రెడ్డి, అమరేందర్ రెడ్డి తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ ఏ పార్టీ నాయకుడు కావాలో ప్రజలే తేల్చుకోవాలి

ఎంపీ అరవింద్‌ను తరిమి కొట్టాలి

జగిత్యాలలో చెల్లని రూపాయి నిజామాబాద్ లో చెల్లుతుందా

బీఆర్ఎస్ కార్యకర్తలు 3-పేజ్ కరెంట్ తీగలు ముట్టుకుంటే మాడిమసై పోతారు

కేసీఆర్ 500 - కేవీ సబ్ స్టేషన్, టచ్ చేస్తే బ్లాస్టవుతరు

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వేధించే అధికారులను వదిలిపెట్టం

ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఈ పార్లమెంట్ ఎన్నికల బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీ ఏ పార్టీ కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. ఒక్క ఆర్మూర్ నియోజకవర్గంలోనే లక్ష ఓట్ల మెజార్టీ ఇచ్చి నిజామాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కు అఖండ విజయం చేకూరుస్తామని ఆయన అన్నారు. నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్ విజయాన్ని కాంక్షిస్తూ ఆర్మూర్ లో గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనిజామాబాద్ ఎంపీ సీటు బీఆర్ఎస్ దేనని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా వంచకకాంగ్రెస్, రైతు ద్రోహి బీజేపీలకు శృంగభంగం తప్పదన్నారు. ఇక్కడి ఎంపీ అరవింద్ ఒక ఫాల్స్, ఫేక్, ఫ్రాడ్ అని పసుపుబోర్డు తేకుండా రైతులను నిలువునా ముంచిన వంచకుడు ఎంపీగా ఆర్మూర్ కు నయా పైస పని చేయలేదన్నారు. ఒక్క పేదవాడికి ఇల్లు కట్టివ్వలేదని, ఏనాడూ ప్రజలను కలిసిందిలేదు, వారి బాగోగులు చూసింది లేదు, అలాంటి అరవింద్ ను ఈ ఎన్నికల్లో తరిమికొట్టుడే అన్నారు. కోరుట్ల ప్రజలు అరవింద్ కు గట్టి బుద్ధి చెప్పారన్నారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఇక్కడ పనేమిటి..? జగిత్యాలలో చెల్లని రూపాయి నిజామాబాద్ లో చెల్లుతుందా..? అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు బుట్ట దాఖల య్యాయన్నారు. గ్యారంటీలు, వారంటీలు పోయి ఇప్పుడు ఓట్ల మీద ఒట్లు పెట్టుకుంటున్నారన్నారు. చెప్పుకోవడానికి ఏమీ లేక బీఆర్ఎస్ పై తిట్ల పురాణం మొదలుపెట్టారన్నారు. తన హయంలోనే ఆర్మూర్ లో అద్భుత అభివృద్ధి జరిగిందన్నారు. కనీవినీ ఎరుగనిరీతిలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు 3-పేజ్ కరెంట్ తీగలు... వారిని ముట్టుకుంటే మాడిమసై పోతారు... కేసీఆర్ 500-కేవీ సబ్ స్టేషన్, ఎవరైనా టచ్ చేస్తే బ్లాస్టవుతరన్నారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వేధించే అధికారులను వదిలిపెట్టం అన్నారు. బీఆర్ఎస్ సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. ఇది సరైంది కాదు అని జీవన్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాకర్తలు అధైర్యం చెంద వద్దన్నారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ను గెలిపించే బాధ్యతను తమ భుజాలపై వేసుకోవాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, బోధన్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆయేషా ఫాతిమా షకీల్, జడ్పి ఛైర్మన్ విఠల్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుద్యోగ విద్యార్థులను మోసం చేసిన మోడీని గద్దె దించాలి

విద్యార్థులకు పిలుపునిచ్చిన ఎన్ఎస్యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఉద్యోగ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిన మోడీని గద్దె దించాలని నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణు రాజ్ పిలుపునిచ్చారు.నగరంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బయట మొహబ్బత్ కి దుకాణ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ న్యాయ గ్యారంటీలను వారికి తెలియజేసి వారిని రిజిస్టర్ చేయించారు. ఈ సందర్భంగా వేణు రాజ్ విద్యార్థులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో కేంద్రంలో పరిపాలన సాగించిన బిజెపి మోడీ ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచిందని, ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. యువతలో విద్వేషం నింపి వారిని ఇతర మతాల పైకి ఉసిగొలపడం కాదని బిజెపికి నిజంగా దేశ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే గత కాంగ్రెస్ ప్రభుత్వంలో లాగా ఐఐటీలు, ఐఐఎంలు, ఎన్ఐటీలు కేంద్రీయ విశ్వవిద్యాలయా లతోపాటు పరిశోధన సంస్థలు తెరవాలని, వాటి ద్వారా మాత్రమే యువతకు విద్యా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. అంతేకానీ మత విద్వేషాలు రెచ్చగొట్టి యువత భవితను నాశనం చేయకూడదని ఆయన అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి యువత, నిరుద్యోగులు మద్దతు తెలపాలని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఐదు యువ న్యాయ గ్యారెంటీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు యువ న్యాయ గ్యారంటీల ప్లకార్డులను విద్యార్థులతో కలిసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వంశీ, శివ, రాజేష్, నిఖిల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మే 2 లోగా సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించాలి

ఇంటర్ విద్య అధికారి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

ఇంటర్ ఫలితాలలో ఫెయిల్ అయిన విద్యార్థులు మే నెల 2వ తేదీ లోగా ఆయా కళాశాలలలో ఫీజులు చెల్లించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి టి. రవి కుమార్ తెలిపారు. ఫెయిల్ అయిన విధ్యర్థులకు మే 24 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ అన్ని కళాశాలలో విద్యార్థుల నుంచి బోర్డు నిర్ణయించిన మేరకు ఫీజులను వసూలు చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు. అధిక ఫీజులు వసూలు చేసే వారి పై బోర్డ్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు మార్కులలో ఇంప్రూవ్ మెంట్ కోసం కూడా ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. మార్కుల రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ కోసం ఆన్లైన్ ద్వారా ఫీజులు చెల్లించాలని తెలిపారు. రీకౌంటింగ్ కు 100 రూపాయలు, రీవాల్యుయేషన్ కు 600 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. ప్రభుత్వ , ఎయిడెడ్, రెసిడెన్షియల్ ప్రైవేటుతో పాటు అన్ని జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ లు తమ కళాశాల లాగిన్ ల ద్వారా విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేసి ఇంటర్ బోర్డు కు చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించి పైన తెలిపిన తేదీలలో పరీక్ష ఫీజులను చెల్లించి పరీక్షలకు సిద్ధపడాలన్నారు.

రానున్న రోజుల్లో ఇందూరు గడ్డ నుంచే దూర ప్రాంతాలకు రైలు సౌకర్యం

జక్రాన్ పల్లి లో త్వరలో విమానాశ్రయం

గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం ఇండియన్ పీపుల్ ఫోరం ఏర్పాటు

ఇందూరు గడ్డమీద అతిపెద్ద పసుపు బోర్డు తెచ్చే బాధ్యత నాదే

భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశం ఐదవ స్థానంలో ఉందని, ప్రధానమంత్రి మోడీ పాలనలో రానున్న రోజుల్లో నిజామాబాద్ గడ్డ నుంచే రామ జన్మభూమి అయోధ్య తో పాటు సుదూర ప్రాంతాలకు రైలు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తామని నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. ఆయన ఎంపీ గా పోటీ చేస్తున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామీతో కలిసి నామినేషన్ వేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 2019లో నాపై నమ్మకంతో అన్నివర్గాల ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించారని, అందరి ఆశీర్వాదంతో ఇచ్చిన హామీలను నెరవేర్చాను అని గుర్తు చేశారు. ఐదేళ్లలో ఒక్క అవినీతి మరక లేకుండా వేలాది కోట్ల రూపాయలతో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో అభివృద్ధి పనులు చేశాను అన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజల కల అయిన జక్రాన్ పల్లి ఎయిర్ పోర్ట్ విషయంలో ప్రభుత్వంతో పోరాడి సాధిస్తా అన్నారు. పొట్టకూటి కోసం లక్షలాదిమంది తెలంగాణ వాసులు ఎడారి బాట పట్టారని, తెలంగాణ ప్రవాస భారతీయులకు రాజకీయాల కతీతంగా సేవలు అందిస్తున్నాం అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లు వచ్చాయని సీఎం రేవంత్ రెడ్డికి ఎన్నారైలు, గల్ఫ్ కార్మికులపై దొంగ ప్రేమ పుట్టుకొచ్చిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గల్ఫ్ కార్మికులకు ఒక్క సంక్షేమాన్ని కూడా ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు ఏ శాఖ పరిధిలో ఉంటదో కూడా సీఎం రేవంత్ రెడ్డికి తెలవదు అని ఎద్దేవా చేశారు. పసుపు బోర్డు శాఖలో ఉంటది వ్యవసాయ శాఖలో కాదు అది తెలుసుకోవాలన్నారు. నాలుగు జిల్లాలకు ఎమ్మెల్సీగా ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాలపై ఎందుకు ప్రశ్నించడం లేదు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్లపై ఒట్టేసి మరీ అబద్ధాలు ఆడుతున్నాడని, 45 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క మంచి పని కూడా చేయలేదు అని ఆరోపించారు. భారతదేశంను ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ప్రపంచంలోనే అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడిగా మోడీ కీర్తింపబడుతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ హిందువుల ఆస్తులు అన్ని ముస్లింలకు ఇస్తానంటుందని, దుబాయ్, అబుదాబి లాంటి దేశంలో కూడా మందిరాలు నిర్మిస్తున్నారు అంటే అది మోడీ గొప్పతనం అని గుర్తు చేశారు. మరోసారి తనకు అవకాశం ఇచ్చి బంపర్ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జాతీయ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్ష్మణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్, ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రాణహాని.. విశాఖ పోలీసులను ఆశ్రయించిన జెడి లక్ష్మీనారాయణ

సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ తన ప్రాణానికి ప్రమాదం ఉందని విశాఖ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు విశాఖ సిపి రవిశంకర్ అయ్యన్నార్‌ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ప్రస్తుతం వివి లక్ష్మినారాయణ జై భారత్ నేషనల్ పార్టీ పెట్టి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ఎంఎల్ఎగా పోటీ చేస్తున్నారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో గాలి జనార్ధన్ రెడ్డిపై అనుమానం వ్యక్తం చేశారు. గాలి జనార్ధన్ రెడ్డిని గతంలో అరెస్ట్ చేసినందుకు తనను అంతమొందించేందుకు విశాఖపట్నంలో కుట్ర జరుగుతుందని తన దృష్టికి వచ్చిందని తన ఫిర్యాదు పత్రంలో వెల్లడించారు. మైనింగ్ కేసుతో పాటు బెయిల్ కోసం జడ్జికి లంచం ఇచ్చిన కేసులోనూ జనార్ధన్ రెడ్డిని వివి లక్ష్మినారాయణ విధుల్లో ఉన్నప్పుడు అరెస్టు చేశారు. ఇప్పుడు గాలి జనార్ధన్ రెడ్డి అలాంటి కుట్ర చేస్తున్నట్లుగా వివి లక్ష్మినారాయణకు స్పష్టమైన సమాచారం వచ్చి ఉంటుందని అందుకే ఫిర్యాదు చేశారని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున పోటీ చేసిన వీవీ లక్ష్మినారా యణ ఈ సారి సొంత పార్టీ పెట్టుకున్నారు. భై భారత్ నేషనల్ పార్టీ పెట్టుకుని ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. ఈ సారి పార్లమెంట్‌కు కాక అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు. విశాఖ ఉత్తరం నుంచి నామినేషన్ వేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తనపై దాడి జరుగుతుందని ఆయన అనుమానిస్తు న్నారు. సంబంధించిన ఆధారాలను కూడా ఆయన పోలీసులకు అందజేశారు. ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న వివి లక్ష్మినారాయణ ప్రస్తుత ఎపి సిఎం జగన్మోహన్ రెడ్డికి చెందిన సిబిఐ కేసుల్లో దర్యాప్తు అధికారి. ఆయనే అప్పట్లో జగన్‌ను అరెస్టు కూడా చేశారు. ఆ కేసుల్లో చార్జిషీట్లు కూడా సిబిఐ జాయింట్ డైరక్టర్‌గా ఉన్న లక్ష్మినారాయణ నేతృత్వంలోనే దాఖలు చేశారు. ఆ తర్వాత ఆయన తన సొంత

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 27-04-2024

కుర్నపల్లి, మంగళ్ పహాడ్, గ్రామలలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం..

బడుగు బలహీన వర్గాలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం..

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా తాటిపత్రి జీవన్ రెడ్డి గెలుపు నల్లేరు మీద నడక అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి, మంగళ్ పహాడ్ గ్రామలలో కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో భాగంగా గ్రామంలోని ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలతో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిగిలిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.అలా జరుగకూడదంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.బడుగు బలహీన వర్గాలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.అనంతరం మంగల్పహాడ్ గ్రామనికి చెందిన రోఛిష్ణ అనే అమ్మాయి ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులను సాధించి రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించిన రోచిష్ణకు శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులిశ్రీనివాస్,జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్,జిల్లా నాయకులు, బిల్లా రామ్మోహన్, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఈరంటి లింగం,మండల నాయకులు పాల్దా భాస్కర్ రెడ్డి,గాంధారి హన్మంత్ రెడ్డి,సంజయ్,ఏజాస్, నవీన్,ఫర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి మండల విద్యార్థినికి రాష్ట్రస్థాయి మార్కులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన దేగ్లూర్ రోచిష్ణ అనే విద్యార్థిని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించింది. మంగల్ పహాడ్ గ్రామానికి చెందిన దేగ్లూర్ పోశెట్టి,విజయలక్ష్మి దంపతుల కూతురు రోచిష్ణ హైదరాబాద్ లోని ఇంపల్స్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదివింది.ఫలితాల్లో 470మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులో నిలిచింది.ఈమేరకు రోచిష్ణను గ్రామస్తులు అభినందించారు.

ఠానాకలాన్ విద్యార్థికి రాష్ట్రస్థాయి మార్కులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ గ్రామానికి చెందిన సాయి అంజన్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించాడు. ఠానాకలాన్ గ్రామానికి చెందిన రానవీర్ గౌడ్ స్వప్న దంపతుల కుమారుడు సాయి అంజన్ హైదరాబాద్ లోని నారాయణ పార్టీ క్యాంపస్ కాలేజీలో ఎంపీసీ మొదటి సంవత్సరం చదివాడు. ఫలితాల్లో 470 మార్కులకు గాను 467 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులో నిలి చాడు. ఈమేరకు సాయి అంజన్ ను గ్రామస్తులు అభినం దించారు.

చెరువు మట్టిని అక్రమంగా ఇటుక బట్టీలకు తరలింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

నాగారం మండల పరిధిలో ని ఫణిగిరి బౌద్ధ క్షేత్రం పక్కన ఉన్న చెరువు నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని ఇటుక బట్టి లకు తరలిస్తున్నారు. చెరువు మట్టిని రైతులు పొలంలో పోసుకోవడంతో పంట పొలాలు సారవంతంగా మారి అధిక దిగుబడినిస్తాయి. కానీ దానికి విరుద్ధంగా కొంతమంది తమ స్వలాభం కోసం ఇటికల బట్టి వ్యాపారితో ఒప్పందాలు కుదుర్చుకుని ప్రభుత్వ అనుమతులు లేకుండానే రైతుల పొలాలకు తరలిస్తున్నామని చెప్పి 100 నుండి 150 ట్రాక్టర్ల మట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. ప్రభుత్వ సంపదను కాపాడవలసిన ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్టు నిమ్మకు నీరేత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని ఇరిగేషన్ శాఖ అధికారులకు మామూల్ల మత్తు విడ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇకనైన జిల్లా కలెక్టర్ స్పందించి ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ సంపాదన కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎన్నికల సమయంలోనైనా అరవిందుకు

రైతులు గుర్తుకు రావడం సంతోషకరం

దశాబ్ది కాలంగా నష్టపోయిన రైతులకు రూపాయి సహాయం చేయలేదు

సీఎం రేవంత్ రెడ్డి ఎకరానికి 10వేలు ప్రకటించారు

ఆగస్టు నాటికి రుణమాఫీ చేసి కొత్త రుణాలు జారీ చేస్తాం

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్తు ఇస్తున్నారా...?

రైతులను ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదు

అభివృద్ధిలో కవితను ఆదర్శంగా తీసుకుంటున్న అరవింద్

అందుకే ఈసారి ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

ఇండియా కూటమికి సంపూర్ణ ఆధిక్యం, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి ఖాయం

విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

గత ఐదు సంవత్సరాలు రైతుల గురించి పట్టించుకోకపోయినా ఈ ఎన్నికల సమయంలోనైనా బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ కు రైతులు గుర్తుకు రావడం చాలా సంతోషకరమైన విషయ మని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నా రు. నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్ సమీపంలో గల పెర్కిట్లో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి వినయ కుమార్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నైనా రైతులు అరవింద్ కు గుర్తుకు రావడం సంతోషం అన్నారు. దశాబ్దకాలంగా పంట నష్ట పోతే గత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి సాయం చేయలేదన్నారు. పంటల బీమాపథకం లేకపోవడంతో పరిహారం అందలేదని ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకృతి వైపరీత్యాలతో నష్ట పోయిన రైతులకు ఎకరానికి 10వేలు ప్రకటించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పంటల భీమా పథకానికి రైతులు చెల్లించాల్సిన ప్రీమియం ప్రభుత్వం భరిస్తుందన్నారు. అంతేకాకుండా ఖరీఫ్ నుంచి పంటల భీమా పథకం అమలు చేయనున్నామని ఆయన తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలతో రైతులు పంట నష్ట పోతే ఇక పై పూర్తి సహాయం అందే అవకాశం ఉందన్నారు. ధాన్యం సేకరణలో కోత లేకుండా తడిసినా, రంగు మారినా కొనుగోలు చేస్తామని సీఎం ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వమే బ్యాంకులకు పూచీకత్తుగా ఉండి ఆగస్ట్ నాటికి రుణ మాఫీ చేసి కొత్త రుణాలు జారీ చేస్తాం అన్నారు. 2004లో ధాన్యం క్వింటాల్ కు రూ. 450 ఉండగా 2014 లో రూ.1350 కి మూడు రెట్లు పెరిగిందన్నారు. ఎన్ డీ ఏ పాలన లో కేవలం రూ. 1350 నుంచి రూ. 2,200 లకు మాత్రమే పెరిగిందని ఆయన తెలిపారు. పెట్టుబడి వ్యయం పెరగడంతో వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదన్నారు. గిట్టుబాటు కావాలంటే క్వింటాల్ కు కనీసం రూ.3వేలు ఉండాలని చెప్పారు. క్వింటాల్ కు రూ.500 బోనస్ అందిస్తామని, రైతు భరోసా పంటకు 7500 అమలు చేస్తామన్నారు. ప్రజలు బిజెపి, కాంగ్రెస్ ఆలోచనలు పరిశీలించాలని ఆయన కోరారు. రైతులకు మేలు చేసే విధానం ఏ పార్టీ చేస్తుందో ఆలోచిం చాలన్నారు. మద్దతు ధరకు చట్ట బద్ధత కల్పించాలని రైతులు ధర్నా చేస్తున్న పట్టించుకోడం లేదన్నారు. అదేవిధంగా రసాయనిక ఎరువుల ధరలు పెంచారని తెలిపారు. మోడీ 50 కిలోల భ్యాగు 45 కిలోలకు తగ్గించి రైతులను మోసం చేయాలని చూస్తున్నారని, యు పీ ఏ పాలనలో ఏక మొత్తంగా లక్ష రుణ మాఫీ చేశాం అని గుర్తు చేశారు. రైతులను రుణ విముక్తులను చేసేందుకు పదేళ్లలో రైతులకు రుణమాఫీ చేయాలని ఆలోచన చేశారా అని ఆయన ప్రశ్నించారు. రైతులకు మాఫీ చేస్తే సోమరి పోతు అవుతడంటు చెబుతున్న మోడీ, బడా వ్యాపారస్తులకు మాత్రం ఎన్పీఏ పేరిట లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. ఉత్తర తెలంగాణకు ఎస్ ఆర్ ఎస్ పి వరమని, బావుల పై ఆధార పడి సాగు చేస్తున్న రైతులకు విద్యుత్ భారం కాకూడదని 2004లో ఉచిత విద్యుత్ ప్రారంభించిన సందర్భాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉచిత విద్యుత్ ఇస్తున్నారా అరవింద్ చెప్పాలన్నారు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టే ప్రయత్నం చేస్తోందని, బిజెపి రైతు వ్యతిరేక పార్టీ అని, రుణమాఫీ చేసే ఆలోచన బిజెపికి ఏమాత్రం లేదన్నారు. రైతులను ఓట్లు అడిగే హక్కు బిజెపికి లేదని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించి ఆ భారం ప్రభుత్వం భరిస్తుందన్నారు. అదే విధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు అమలు చేస్తూ కెసిఆర్ బకాయిలు చెల్లిస్తున్నం అన్నారు. అంతేకాకుండా ఇచ్చిన హామీలలో భాగంగా త్వరలోనే తులం బంగారం అమలు చేస్తాం అన్నారు. ఇకపోతే పసుపు బోర్డు మరొక ఐదేళు ఇవ్వాలని, 66 చక్కర కర్మాగారాలు పునః ప్రారంభించమని చెబుతున్న అరవిందు బోధన్ చక్కర కర్మాగారం ఎందుకు పునః ప్రారంభించలేదు అని నిలదీశారు. నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు చేసిన పాపం ఏమిటి నీకు ఓటు వేయడమే నా అని నిలదీశారు. చక్కర కర్మాగారం పునః ప్రారంభించాలని నేను చర్చించని సమావేశం లేదు అని గుర్తు చేశారు. ఐదేళ్లు కవితను మరో 5 ఏళ్ళు ఎంపీగా ఉన్న అరవింద్ కవితను ఆదర్శంగా తీసుకున్నాడన్నారు. ఇదిలా ఉండగా ఆర్మూర్, అదిలాబాద్ రైల్వే లైన్ మీ చేతిలో ఉన్నది ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. నాడు కవిత.. నేడు అరవింద్ రైతులను మోసం చేశారని ఆరోపించారు. అందుకే ఈసారి ప్రజలు మార్పును కోరుకుంటున్నారని గుర్తుంచుకోవాలన్నారు. ప్రజలు ఇండియా కూటమికి కూడా సంపూర్ణ ఆధిక్యం వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేస్తూ రైతుల సమస్యలు పరిష్కరించెందుకు కృషి చేస్తాను. ఈ ఎన్నికలు పెట్టుబడిదారులకు, రైతాంగానికి మధ్య జరుగుతున్నాయన్నారు. అందుకే ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని జీవన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూర్బన్ పథకం ద్వారా ఎడపల్లి మండలానికి వన్నె తెచ్చింది ఎంపీ అరవిందే...

వడ్డీ మోహన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పట్టణాల్లో ఉన్న సౌకర్యాలను గ్రామాల్లో కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన రూర్బన్ పథకం కింద ఎడపల్లి మండలాన్ని ఎంపిక చేసి 30 కోట్ల నిధులతో ఎడపల్లి మండలానికి వన్నె తెచ్చింది నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవిందే అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరోసారి ఓట్ల కోసం ప్రజల మధ్యకు వెళ్ళడం సిగ్గు చేటని ఆయన పేర్కొన్నారు.శుక్రవారం ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి,మంగళ్ పహాడ్ గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గత 5 సంవత్సరాలు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న ధర్మపురి అరవింద్ పట్టణాలలో ఉన్న వసతులను పల్లెలలో ప్రజలకు అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో రూర్బన్ పథకం ద్వారా ఎడపల్లి మండలానికి నిధులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి పనులను చేశారని అన్నారు.అలాగే కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను,చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు వద్దకు వెళ్లి కూలీలను కలిసి కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ మరోసారి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ధర్మపురి అరవింద్ ను భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీకి మరోసారి ప్రధానిగా పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్,అసెంబ్లీ కన్వీనర్ కురెళ్ళ శ్రీధర్, నాయకులు రమణ,గెంటే శ్రీనివాస్,బాల్ రాజ్ గౌడ్, సురేష్,శ్రవణ్, పరుశురాం, తదితరులు ఉన్నారు.

పంద్రాగస్టులోపు హామీలు నెరవేర్చకుంటే తప్పుకో

(మొదటి పేజీ తరువాయి)..

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని సోనియా చేత లేఖ కూడా రాయించారు. ప్రజలను మోసం చేసేందుకు ప్రస్తుతం దేవుళ్లను కూడా వాడుకుంటున్నారు.'అని హరీశ్ అన్నారు.

హామీల అమలు నాకు ముఖ్యం : 'బాండ్ పేపర్లకు కాలం చెల్లడంతో ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ, ఆరు గ్యారంటీలపై ప్రమాణాలు చేస్తున్నారు. గడువులోపు హామీలు అమలు చేస్తే నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ఉపఎన్నికకు కూడా దూరంగా ఉంటా. సీఎం రేవంత్ కూడా రాజీనామా పత్రం ఇస్తేనే ప్రజలకు నమ్మకం కలుగుతుంది. కొడంగల్‌లో ఓడితే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటించిన రేవంత్ ఆ తర్వాత మాట తప్పాడు. కానీ నాకు మాత్రం ఐదేళ్ల పదవి కంటే ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చడం ముఖ్యం. రాష్ట్ర ప్రజలకు మేలు కలగడంలోనే నాకు ఆనందం ఉంది. ప్రతిపక్ష పార్టీగా హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత నాపై ఉంది'అని హరీశ్ వ్యాఖ్యానించారు.

బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ

(మొదటి పేజీ తరువాయి)..

తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి గుడుపుఠానీ నడుపుతున్నా యన్నారు. బిడ్డ బెయిల్ కోసం జహీరాబాద్ బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను బీజేపీలోకి తొలిందే కేసీఆర్ అని విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌ను కేసీఆర్ గాలికి వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి శెట్కార్‌ను గెలిపిస్తే జహీరాబాద్, నారాయణ ఖేడ్ ప్రాంతంలో 2 వేల ఎకరాల్లో ఫార్మా క్లస్టర్‌ను ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎన్నికల తర్వాత మహిళా ఐటీఐ కాలేజీ ఇస్తామన్నారు. అనంతరం మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. బీజేపీని గెలిపిస్తే సమాజానికే పెను ప్రమాదం అన్నా రు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్‌ను గెలిపిం చాలని కోరారు. ఈ సభలో అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సంజీవ రెడ్డి, మదన్ మోహన్, లక్ష్మి కాంతారావు, రోహిత్ చౌదరి పాల్గొన్నారు.

చోటే భాయి, బడే భాయి ఇద్దరూ ఒక్కటే..

(మొదటి పేజీ తరువాయి)..

న్యాయం జరుగుతది..'అని చెప్పారు. రైతుబంధుకు గ్యారంటీ లేదు : 'కాంగ్రెస్ వచ్చి ఐదు నెలలు అయ్యింది. ఓటేస్తే నిమిషాల్లో చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఏ పని చేయలే. రైతుబంధు రూ.15 వేలు, రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు రూ.500 బోనస్ గోవిందా. మహబూబ్‌నగర్ జిల్లాలో 25 నుంచి 30 ఎకరాలు ఉన్న రైతు కూడా హైదరాబాద్ వచ్చి ఆటో నడిపేది. వాళ్లను ఆదుకోవాలనే రైతుబంధు అందరికీ ఇచ్చాం. ఇప్పుడు 5 ఎకరాలకే ఇస్తాం అంటున్నరు. రైతులు తెలంగాణ బిడ్డలు కాదా? ఆరు ఎకరాలు ఉంటే కోటీశ్వరులా? నాకు తెలిసి ఇకముందు రైతుబంధుకు గ్యారంటీ ఉండదు.

స్కూటీలు రాలే..లూటీలు వస్తున్నయి. :

రెసిడెన్షియల్ స్కూళ్లలో విషాహారం తిని విద్యార్థులు చనిపోతున్నా.. చూసే దిక్కు లేదు. ఇప్పటికే నలుగురైదుగురు చనిపోయారు. ఆడబిడ్డలకు స్కూటీలు రాలే కానీ లూటీలు వస్తున్నాయి. కల్యాణలక్ష్మి రూ.లక్ష, తులం బంగారం, మహిళలకు రూ.2,500, ఆసరా పెన్షన్ రూ. 4 వేలు ఏమయ్యాయి? ముస్లిం సోదరులకు ప్రతి రంజాన్ పండుగకు తోఫా ఇచ్చాం. ఈసారి తోఫా ఎందుకు రాలేదు? ప్రజలు నమ్మడం లేదనే ముఖ్యమంత్రి దేవుని పేరుమీద ఒట్లు పెట్టి ఓట్లు అడుతున్నాడు..'అని కేసీఆర్ ధ్వజమెత్తారు. కేసీఆర్ వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, నరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.